రాంనగర్ డివిజన్ శాస్త్రినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ బోర్‌వెల్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదివారం ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావు లపాటి మోజస్, సమ్మయ్య, రాము, దస్తగిరి, ఉపేందర్, రవి, నాయుడు, శ్యామ్ పాల్గొన్నారు.
– ముషీరాబాద్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే గోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 1 : భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముషీరాబా ద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నా రు. ఆదివారం గాంధీనగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో ఆయన మాట్లాడారు. భా రీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పెద్దలు పిల్లలను బయటకు పంపిచవద్దని, పెద్ద వారు అవసరం ఉంటేనే బయటికిరావాలని ఆయన సూచించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా విద్యుత్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

మ్యాన్‌హోల్‌లో మట్టిని తొలిగిస్తున్న సిబ్బంది చిత్రంలో జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ భావన

కాచిగూడ : ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు జలమండలి డీజీఎం కృష్ణ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టలో ఉంచుకుని కాచిగూడ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో ఆదివారం డీజీఎం,ఏఈ పర్యటించి పొల్యూషన్ ట్రేసింగ్ మిషన్‌తో నీటి సమస్యను తెలుసుకొని పరిష్కరించారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ.. కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పొల్యూషన్ ట్రాక్ మిషన్‌తో నీటి సమస్యలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ భావన, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ వెంకటేశ్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షానికి రోడ్లన్నీ జలమయం

లంకలో ఇండ్లలోకి చేరిన వరద నీరు పరిశీలిస్తున్న డీసీ మారుతీ దివాకర్, కార్పొరేటర్ లావణ్య

- కూలిన చెట్లు...బస్తీల్లోకి వరదనీరు
- సహాయక చర్యలో అధికారులు

అంబర్‌పేట, సెప్టెంబర్ 1: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అంబర్‌పేట నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట, తిలక్‌నగర్ చౌరస్తా, గాయత్రి టవర్స్, గోల్నాక డివిజన్‌లోని తులసీరాంనగర్(లంక) తదితర ప్రాంతాల్లో వరద చేరింది. బాగ్‌అంబర్‌పేట ఎస్బీహెచ్ కాలనీలో ఓ పెద్ద చెట్టు కూలి ఇంటిపై పడింది. కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి ఉద్యానవన వాఖ అధికారులను పిలిపించి కూలిన చెట్టును తొలగించారు. అలాగే అంబర్‌పేట డివిజన్ చెన్నారెడ్డినగర్‌లో కూడా ఓ చెట్టు ఇంటిపై ఒరిగింది. డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ హార్టికల్చర్ సిబ్బందిని పిలిపించి చెట్టు కొమ్మలను కొట్టించారు.గోల్నాక డివిజన్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ మారుతీ దివాకర్‌తో కలిసి న్యూతులసీరాంనగర్(లంక)లో పర్యటించి వరద పరిస్థితిని పరిశీలించారు.

మెహిదీపట్నం : వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని టోలిచౌకి, నానల్‌నగర్,లంగర్‌హౌస్ పరిసర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ జియాఉద్దీన్,ఎస్ ఈ రత్నాకర్ సహదేవ్,డిప్యూటీ కమిషనర్ శశి రేఖ, ఈఈ వెంకటశేషయ్య, ఏఎంఓహెచ్ మహ్మద్ ఇర్షాద్ ఇక్బాల్‌లతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. నీరు సక్రమంగా పోయేలా చర్యలు తీసుసకున్నారు.

గోకుల్ నగర్‌లో కారు ధ్వంసం..

వర్షం కురుస్తుండటంతో నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో రెండు చోట్ల చెట్లు కూలిపోయాయి. మల్లేపల్లి గోకుల్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో చెట్టు కారుపై కూలడంతో కారు ధ్వంసం అయ్యింది.అదే విధంగా ఆగాపురా ప్రధాన రహదారిపై చెట్టు కూలడంతో ట్రాఫిక్ రాకపోకల్లో అంతరాయం ఏర్పడింది. హబీబ్‌నగర్ పోలీసులు అక్కడికి చేరుకొని చెట్టును రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

గోకుల్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో స్తంభం కూలడంతో ధ్వంసమైన కారు

టోలిచౌకిలో.. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

చిక్కడపల్లి: సుందరయ్య విజ్ఞానకేంద్రం ఎదుట రోడ్డుపైకి చేరిన వరద నీరు

చెన్నారెడ్డినగర్‌లో ఇంటిపై కూలిన చెట్టు

ముషీరాబాద్: వీఎస్టీరోడ్డు, రాంనగర్ రోడ్డులో జలమయమైన రహదారి

బాగ్‌అంబర్‌పేట ఎస్బీహెచ్ కాలనీలో కూలిన చెట్టు..పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి.పద్మారెడ్డి

అంబర్‌పేట చెన్నారెడ్డినగర్‌లో కూలిన చెట్టును తొలగింపజేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్

కాచిగూడ నింబోలి అడ్డా సమీపంలో కూలిన చెట్టును తొలగింపజేస్తున్న కార్పొరేటర్ ఉమ

లంగర్‌హౌస్ మూసీ పరివాహక ప్రాంతాల్లో డిప్యూటీ కలెక్టర్ వీర బ్రహ్మచారి పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట గోల్కొండ తహసీల్దార్ డి.అహల్యారెడ్డి, ఎంఐఎం నాయకులు మాతంగి రమేశ్, వజీ ఉజ్జమాసిద్ధికీ తదితరులు ఉన్నారు. –మెహిదీపట్నం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గాంధీభవన్ పటేల్ నగర్ వైపు ఉన్న ప్రహరీ కుప్ప కూలింది. అక్కడ నిలిపి ఉన్న కార్లపై గోడ కూలడంతో వాహనాలు పాక్షికంగా ధ్వంసమయ్యాయి.
– అబిడ్స్

సాహిత్య దీపిక వ్యాస సంపుటి ఆవిష్కరణ

తెలంగాణ గజల్ కవయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సాహిత్య దీపిక వ్యాస సంపుటి ఆవిష్కరణ, ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆచార్య ఎస్వీ.రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. అచార్య వెల్దండ నిత్యానందరావు, సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, సూరారం శంకర్, ముకుండ సుబ్రహ్మణ్యం, కాంతి కృష్ణ, సుబ్బా జ్యో త్స్న, గడ్డం శ్యామల, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
–ముషీరాబాద్, సెప్టెంబర్ 1

సేవా భావంతో పనిచేయాలి

సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని బీఆర్ఎస్ నగర నాయకుడు అప్రోజ్ పటేల్ అన్నారు. ఆదివారం మై వీ హెల్ప్ యూ సంస్థ ఆధ్వర్యంలో అనుసూయ, నారాయణ్ సింగ్ సేవా సమితి జ్ఞాపకార్థం పేరిట పేద విద్యార్థులకు ఉచితంగా నోట్స్ బుక్స్, జాతీయ, రాష్ట్ర స్థాయి వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు కిట్లు, బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిట్టు, ప్రణయ్‌కుమార్, గోవిందర్‌సింగ్, బంటి,మున్నాసింగ్ పాల్గొన్నారు.
– కాచిగూడ, సెప్టెంబర్ 1

సమాజానికి సేవ చేస్తేనే.. జీవన పరమార్థం

సమాజానికి సేవ చేయడంలోనే నిజమైన జీవన పరమార్థం ఉందని ఇగ్నో ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ సమద్ ఇబ్రహీం అన్నారు. ఆదివారం రెడ్‌హిల్స్‌లో గల ఫ్యాప్సీ ఆడిటోరియంలో వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ రిలీజియస్ అండ్ నాలెడ్జ్ సంస్థ 37వ వార్షికోత్సవం సందర్భంగా సమాజ సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. ముఖ్య అతిథిగా అబ్దుల్ సమద్ ఇబ్రహీం హాజరై మాట్లాడారు. తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు తన్వీర్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.
– తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 1

సోమనాథ్ ఆర్య మృతి తీరని లోటు

ఆర్య సమాజ్ సంఘ కార్యకర్త,ప్రముఖ సంఘ సేవకులు,విద్యావేత్త సోమనాథ్ ఆర్య మృతి తీరని లోటని వక్తలు పేర్కొన్నారు.ఆదివారం సుల్తాన్‌బజార్ ఆర్య సమాజ్‌లో సోమనాథ్ ఆర్య సంతాప సభతో పాటు శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి మాజీ కార్పొరేటర్ రామచంద్రరాజు,ఆర్య సమాజ్ ప్రతినిధులు ధర్మతేజ,శృతికాంత్ భారతి,నరేంద్ర ఆర్య,సోమనాథ్ ఆర్య సతీమణి దుర్గా భవాని,కుమారుడు వేదనాథ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. – సుల్తాన్‌బజార్

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

కాచిగూడ,సెప్టెంబర్ 1: విద్యార్థి అదృశ్యమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ వివరాల ప్రకారం.. గోల్నాకలోని సంజీవయ్యనగర్‌కు చెందిన రమేశ్ కుమారుడు రక్షల్ సంగమేశ్(15)9వ తరగతి చదువుతున్నాడు. శనివారం రూ.3 వేలు తీసుకొని ఇంట్లోంచి వెళ్లి ఇంటికి రాకపోవడంతో ఆదివారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో సోదరుడు రక్షల్ సాయికుమార్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు మందలించడంతో..

తల్లిదండ్రులు మందలించడంతో కూతురు అదృశ్యమైంది.కాచిగూడ ఎస్సై జి.సురేశ్‌కుమార్ వివరాల ప్రకారం.. తిలక్‌నగర్‌కు చెందిన గడ్డం మనిషా(21)తల్లిదండ్రులు మందలించినందుకు మనస్థాపంతో శనివారం ఇంట్లోంచి వెళి ఇంటికి రాలేదు. ఆమె తండ్రి భిక్షపతి ఆదివారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ ఎస్సై తెలిపారు.

ఇద్దరు వృద్ధులు మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 1: అనారోగ్యంతో పుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందాడు.కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వృద్ధుడు (70)కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుకభాగంలో గల పుట్‌పాత్‌పై అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సమాచారం అం దుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. వివరాల కోసం 8712660542లో సంప్రదించాలని అడ్మిన్ ఎస్సై కోరారు.

మరో ఘటనలో..

పుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందాడు.కాచిగూడ ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి కాచిగూడ రైల్వేస్టేషన్ పార్కింగ్ పుట్‌పాత్‌పై ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. వివరాలకు 8712 660545లో సంప్రదించాలని కోరారు.

యువత అండగా ఉండాలి

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు యువత సహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం మల్లేపల్లి డివిజన్ హబీబ్‌నగర్‌లో ఎమ్మెల్యే, ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్‌తో కలిసి పర్యటించారు. ప్రజలకు యువకులు సహకారం అందించాలని అన్నారు.

బీసీ మహిళ లకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,పాల్గొన్న గుజ్జ కృష్ణ, జయంతి తదితరులు

కాచిగూడ, సెప్టెంబర్ 1: పార్లమెంట్‌లో పాసైన మహిళా బిల్లులో జనాభా ప్రకారం కేంద్ర ప్రభుత్వం బీసీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, ఉపకోటా కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, మట్టా జయంతిగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని ఓ హోటల్‌లో వివిధ సంఘాల బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనాభా దామాష ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో మహిళలకు ఎంత శాతం రిజర్వేషన్లు ఇస్తున్నదో చెప్పాలన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలిగా మట్టా జయంతిని నియమిస్తూ,నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల శ్రీనివాస్, నందగోపాల్, నరేందర్‌గౌడ్, వేముల రామకృష్ణ, ఉదయ్, మంజు, సుజాత, వరలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించేలా ఉండాలి : ఆనంద్

గణేశ్ మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న జి.ఆనంద్‌గౌడ్

అంబర్‌పేట, సెప్టెంబర్ 1 : రాబోవు వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ మండపాల వద్ద భక్తిభావం పెంపొందించే కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ జి.ఆనంద్ గౌడ్ అన్నారు. ఆదివారం గోల్నాక డివిజన్‌లో మండపాల నిర్వాహకుల సమావేశాన్ని సమితి కో–కన్వీనర్ ఎస్.శ్రీధర్‌గౌడ్ అధ్యక్షతన ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద భక్తి, జాతీయ భావం పెంపొందించే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో సమితి గోల్నాక డివిజన్ కన్వీనర్ హరి, నియోజకవర్గం కో–కన్వీనర్లు పి.గోవర్ధన్‌రెడ్డి, డా.పుట్ట పాండురంగయ్య, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మూల రవీందర్‌గౌడ్, ఆర్యుల శ్రీనివాస్, పవన్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్, కృష్ణ, రాజేష్, ఈశ్వర్, నిరంజన్, బసవరాజు, రాజు, కేశవ్, జగదీష్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా నిలయాన్ని పరిరక్షించుకోవాలి

ప్రముఖ రచయిత్రి రమామేల్కొటెకు రావి చెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 1: తెలుగు భాషా సంస్కృతులు, గ్రంథాలయాలకు స్ఫూర్తిగా నిలిచిన శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని వక్తలు గుర్తు చేశారు. సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో భాషా నిలయం వ్యవస్థాపకురాలు రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారాన్ని ఆదివారం సాయంత్రం ప్రముఖ రచయిత్రి రమా మేల్కొటెకు ప్రదానం చేసి సత్కరించారు. భాషా నిలయం వ్యవస్థాప దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కె.వి రమణాచారి పాల్గొని ప్రసంగించారు. భాషా నిలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కె. చంద్రప్రకాశ్‌రావు, గౌరవ కార్యదర్శి టి. ఉడయవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ పురస్కారగ్రహీత డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనంలో కవులు డాక్టర్ ఫణీంద్ర, నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, తుమ్మూరి రాంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

అబిడ్స్, సెప్టెంబర్ 1 : రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కోరారు. ఆదివారం శాంతినగర్‌లోని మత్స్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అనేక జిల్లాల్లో చెట్లు కొట్టుకు పోగా రోడ్లపైకి నీరు చేరి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల నుంచి నీటి ప్రవాహం పెరిగినందున గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మాలకుంట వాసులకు ఆహార పొట్లాలను అందజేస్తున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

అబిడ్స్, సెప్టెంబర్ 1 : పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ కోరారు. వర్షాల నేపథ్యంలో మాలకుంటలోని గుడిసె వాసులకు ఆయన ఆహార ప్యాకెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్‌సింగ్, శ్రీనివాస్ యాదవ్, జగపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాహచర్య బంధం పుస్తకాల ఆవిష్కరణ

సాహచర్య బంధం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి,సెప్టెంబర్ 1: తెలంగాణ భాషా సాంస్కృతిక, మనస్సున మనసై షేస్బుక్ సమూహపు ఆధ్వర్యంలో దివంగత రచయిత్రి పద్మా దాశరథి రెండు పుస్తకాలు, పద్మా దాశరథి రచనలు మనస్సు ముచ్చట్లు, సాహచర్య బంధం (జంట నవలలు) ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత ప్రభాకర్‌జైని, ఆత్మీయ అతిథిలుగా మామిడన్న సుబ్బారావు, డాక్టర్ మామిడి హరికృష్ణలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తకాలను ఆవిష్కరించారు. పుస్తక ప్రచురణ కర్త కాకునూరి దాశరథి, జొన్నల గడ్డ కనకదుర్గ, నండూరి సుందరీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అభినయంపై ప్రదర్శనాత్మకం

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 1: అమృత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగరంలోని మోతినగర్‌లో గల ఐఆర్ఏ స్టూడియోలో శ్రుతి గోపాల్(బెంగళూరు) నేతృత్వంలో ఎక్స్‌ప్లోర్(అభినయం) అనే అంశంపై శని, ఆదివారాలలో రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో వివిధ కళారూపాలకు చెందిన 54మంది ఔత్సాహిక విద్యార్థులకు అభినయం అనే అంశంపై ప్రదర్శనాత్మక ప్రసంగాలు చేశారు. ఉస్తాద్‌బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారగ్రహీత, కూచిపూడి నృత్య గురువు సురేంద్రనాథ్ మురుమళ్ళ,నృత్య గురువులు శ్రుతి గోపాల్ కృష్ణ, స్వాతి అట్లూరి(కూచిపూడి), సంజయ్‌కిశోర్(కథక్) పాల్గొని ప్రసంగించారు.